APTEL /25/A2478

# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం — తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 57 గుంటూరు, శుక్రవారం 07- 11 - 2025 పేజీలు : 4 వెల. 2 /-

రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో


- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349

# డేటా ఆధారిత పాలన



**అమరావతి, నవంబర్ 06 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** డేటా డ్రైవెన్ గవర్నెన్స్‌పై సీఎం చంద్రబాబు నాయుడు ఈరోజు (గురువారం) సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. దీర్ఘకాలిక, మధ్యకాలిక, స్వల్పకాలిక లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకుని పౌరులకు సుపరిపాలన అందించాలని అన్నారు. అదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని.. దానికి అనుగుణంగానే విజన్ ప్రణాళికలను రూపొందించామని వెల్లడించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నదే లక్ష్యం కావాలని సూచించారు. గ్రామ సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా మార్చుకుని సమర్ధంగా ఆ విభాగాన్ని వినియోగించుకుందామని అధికారులకు తెలిపారు. అంతా కలిసి కట్టుగా పనిచేసి ఇటీవల వచ్చిన తుఫానును టెక్నాలజీ వినియోగంతో ప్రాణ, ఆస్తి నష్టాన్ని బాగా తగ్గించగలిగామని సీఎం అన్నారు. రాష్ట్రస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకూ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసి ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించగలిగామన్నారు. డేటా ఆధారిత పాలన అనేది ఇప్పుడు అత్యంత కీలకమైన అంశంగా మారిందని చెప్పుకొచ్చారు. క్వాంటం కంప్యూటర్‌ను వచ్చే జనవరి నుంచే అమరావతిలో ప్రారంభించబోతున్నామని తెలిపారు. సీఎఫ్ఎంఎస్ వ్యవస్థ ద్వారా సమర్ధంగా వనరుల్ని వినియోగించగలుగుతున్నామని అన్నారు. గత ప్రభుత్వ చేసిన విధ్వంసాన్ని చక్కదిద్దుతూ ఉన్న సమస్యల్ని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని సీఎం తెలిపారు.

**వేగంగా నిర్ణయాలు...**

2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని కోరుతున్నామని అన్నారు. నెలవారీ, త్రైమాసిక లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని ఫలితాలను సాధించాలని సూచించారు. నిర్దిష్ట ప్రమాణాలకు అనుగుణంగానే ప్రభుత్వం పౌరసేవలు అందించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. ప్రతీ నియోజకవర్గానికి ఓ సీనియర్ అధికారి నేతృత్వంలో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి విజన్ ప్లాన్ అమలు చేస్తామన్నారు. ఆర్టీజీఎస్ ద్వారా సేకరించిన సమాచారాన్ని విశ్లేషించి ఆయా శాఖలకు అప్పగిస్తున్నామని.. దానికి అనుగుణంగానే నిర్ణయాలు వేగంగా తీసుకోవాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి వెల్లడించారు.

**రియల్ టైమ్ గవర్నెన్స్ కాలం...**

ప్రస్తుతం రియల్ టైమ్ గవర్నెన్స్ కాలం నడుస్తోందని.. సిటిజెన్ డేటా అంతా క్రోడీకరించామని సీఎం తెలిపారు. అంగన్‌వాడీల స్థాయి నుంచే విద్యార్థుల డేటా అనుసంధానం కావాలని అధికారులకు సూచించారు. అవేర్ ద్వారా విస్తృతమైన డేటాను సమన్వయం చేసుకుని వేగంగా నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు. డేటా లేక్ ద్వారా అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన సమాచారం ఒక్క చోటే క్రోడీకరించి నిర్ణయాలు తీసుకునే వెసులుబాటు కల్పిస్తున్నామని వెల్లడించారు. ఈ డేటా ద్వారా రియల్ టైమ్‌లోనే అనలటిక్స్ చేసి వాటి ద్వారా తక్షణ నిర్ణయాలు తీసుకునేందుకు ఆస్కారం ఉందని చెప్పుకొచ్చారు. ప్రిడిక్టివ్ అనలటిక్స్‌కు కూడా టెక్నాలజీ ద్వారా సాధ్యం అవుతోందన్నారు. ప్రజల సంక్షేమం కోసం, పాలన కోసం భారీస్థాయిలో బడ్జెట్ వ్యయం చేస్తున్నామని.. నిధులు వ్యయం సమర్ధంగా జరగాలని సూచనలు చేశారు.

**ఆ పరిస్థితి మారాలి...**

ప్రస్తుతం ఇ-ఫైల్స్ కూడా అందరికీ అందుబాటులో ఉన్నాయని.. ఎంత వేగంగా నిర్ణయం తీసుకుంటున్నారన్నదే ప్రశ్న అని అన్నారు. గతంలో ఒక్క చదువుకే కులం, స్థానికత, ఆదాయం ఇలా వేర్వేరు ధృవపత్రాలు 10 రోజులు ఆఫీసుల చుట్టూ తిరిగి తీసుకోవాల్సి వచ్చేదని గుర్తుచేశారు. ఈ పరిస్థితి అంతా మారిపోవాలని... కేంద్రం తీసుకొచ్చిన డీజీ లాకర్‌ను సమర్ధంగా వినియోగించాలని ఆదేశించారు. అందరూ అన్ని శాఖలలోని సమాచారాన్ని తెలుసుకుని దానిని గుర్తించి పనిచేయాలని ముఖ్యమంత్రి సూచనలు చేశారు.

**ప్రజలకు చెప్పాల్సిందే...**

ఇటీవల జరిగిన బస్సు ప్రమాదాల వల్ల చాలా ప్రాణాలు పోయాయని అన్నారు. శ్రీకాకుళంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొక్కిసలాటి ప్రమాదం జరిగిందని.. ఒక సంఘటన తర్వాత ఆయా తప్పులు దిద్దుకోవాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. ఎస్ఓపీ ఉన్నా దానిని ఎందుకు పాటించలేకపోతున్నాని ప్రశ్నించారు. పీపుల్స్ పాజిటివ్ పర్సెప్షన్‌కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. గత పాలకుల హయాంలో ఎక్సైజ్‌లో తీవ్రమైన అవకతవకలు జరిగాయని విమర్శించారు. వాటన్నింటినీ సరిచేస్తుంటే మళ్లీ ప్రభుత్వంపైనే బ్లేమ్ గేమ్ వేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. పారదర్శకత పాటించటంతో పాటు దానిని ప్రజలకు కూడా సరిగ్గా చెప్పుకోవాలని తెలిపారు. పోలీసు విభాగానికి సంబంధించిన వివరాలు కూడా డేటా లేక్‌కు అనుసంధానం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఈ సమీక్షలో మంత్రులు, కార్యదర్శులు, హెచ్ఓడీలు పాల్గొనగా... జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు.

తప్పు ఏ పార్టీవారు చేసిన

# చర్యలు తప్పవు



**అమరావతి, నవంబర్ 06 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** "కూటమి ప్రభుత్వం 'డ్రగ్స్ వద్దు బ్రో' అంటూ యువతను కాపాడే ప్రయత్నం చేస్తుంటే, వైసీపీ నేతలు మాత్రం 'డ్రగ్స్ కావాలి బ్రో' అన్నట్లుగా ప్రవర్తిస్తున్నారు" అని హోంమంత్రి అనిత మండిపడ్డారు. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయిని పూర్తిగా నిర్మూలించేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని, ఈ క్రమంలోనే 'ఈగల్' వ్యవస్థను పటిష్ఠం చేశామని తెలిపారు. ఈ బృందాల పనితీరు వల్లే విశాఖ వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండారెడ్డి డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడ్డాడని ఆమె వెల్లడించారు. యూనివర్సిటీ విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని కొండారెడ్డి డ్రగ్స్ సరఫరా చేస్తున్నాడని, యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాడని ఆరోపించారు. ఇంతటి తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న కొండారెడ్డిని జగన్ ఎందుకు పార్టీ నుంచి సస్పెండ్ చేయలేదని ఆమె సూటిగా ప్రశ్నించారు. "ఒక బాధ్యతాయుతమైన నాయకుడిగా జగన్ ఎందుకు చర్యలు తీసుకోలేదు? డ్రగ్స్ వాడే వారికి మీ పార్టీలో స్థానం కల్పిస్తారా?" అని ఆమె నిలదీశారు. తప్పు ఎవరు చేసినా, ఏ పార్టీకి చెందినవారైనా ఉపేక్షించేది లేదని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు.

# చంద్రబాబుకు షాకిచ్చేలా జగన్ వ్యూహం!



**అమరావతి, నవంబర్ 06 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రయివేటీకరణ అంశంపై ప్రతిపక్ష నాయకుడు వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి పోరుబాట పట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేలా శక్తివంతమైన ఉద్యమాలు చేపట్టాలని ఆయన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) విద్యార్థి విభాగానికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా, 'ఈ ఉద్యమాలు సీఎం చంద్రబాబు నాయుడుకు షాక్ తగిలేలా ఉండాలి' అని ఆయన ఉద్ఘాటించడం రాష్ట్ర రాజకీయాల్లో కొత్త ఉత్కంఠను రేపింది. ఈ ప్రకటన ద్వారా, ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ ఎంత తీవ్రంగా పోరాడబోతోందో స్పష్టమవుతోంది.

ప్రయివేటీకరణ ఆలోచనను అడ్డుకోవడానికి, వైసీపీ 'రచ్చబండ' పేరుతో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ భారీ సంతకాల సేకరణ ఉద్యమం ద్వారా ప్రభుత్వ నిర్ణయంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను బలంగా చాటి చెప్పాలని జగన్ యోచిస్తున్నారు. ఈ కార్యక్రమం కేవలం నగరాలకే పరిమితం కాకుండా, విద్యార్థి విభాగం గ్రామస్థాయి నుంచి క్రియాశీలకంగా ఉండాలని, తద్వారా ఉద్యమం అన్ని వర్గాల ప్రజల మద్దతుతో బహుముఖంగా సాగాలని ఆయన సూచించారు. ఈ సంతకాల సేకరణకు సంబంధించిన కార్యాచరణను పార్టీ శ్రేణులకు వివరించారు. వైద్య కళాశాలల అంశంతో పాటుగా, ఫీజు రీయింబర్స్‌మెంటు బకాయిల అంశంపైనా వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక జారీ చేశారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న ఈ కీలక సమస్యపై డిసెంబర్ వరకు మాత్రమే గడువు ఇస్తామని, ఆ లోగా బకాయిలు చెల్లించకుంటే ఈ రెండు అంశాలపైనా ప్రభుత్వాన్ని నిలదీస్తూ మరింత ఉధృతమైన ఉద్యమాన్ని చేపడతామని ఆయన స్పష్టం చేశారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉచిత వైద్య విద్యను, సాధారణ ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలను దూరం చేసే ప్రయివేటీకరణను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని ఆయన ప్రకటించారు. ముఖ్యమంత్రికి షాక్ తగిలేలా ఉద్యమాలు ఉండాలన్న జగన్ పిలుపు నేపథ్యంలో, వైసీపీ విద్యార్థి విభాగం, ఇతర అనుబంధ సంఘాలు ఇకపై మరింత దూకుడుగా పనిచేయడానికి సన్నద్ధమవుతున్నాయి. 'రచ్చబండ' ద్వారా కోటి సంతకాల లక్ష్యాన్ని చేరుకోవడానికి గ్రామ స్థాయి నుంచి పటిష్టమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని పార్టీ అధినేత ఆదేశించారు. వైద్య విద్య, ప్రభుత్వ వైద్యం పేదలకు అందుబాటులో ఉండాలన్న లక్ష్యంతో మొదలైన ఈ పోరాటం, రానున్న రోజుల్లో అధికార కూటమికి, ప్రతిపక్ష వైసీపీకి మధ్య ప్రధాన ఘర్షణగా మారే అవకాశం కనిపిస్తోంది.

# రోడ్ల అభివృద్ధికి నిధులు విడుదల చేయండి



**దర్శి, నవంబర్ 06 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** మొంథా తుఫాన్‌తో దర్శి నియోజకవర్గంలో కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, కాలువల పునర్నిర్మాణానికి నిధులు విడుదల చేయాలని సీఎం చంద్రబాబుకు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి విజ్ఞప్తి చేశారు. గురువారం అమరావతిలో సీఎం చంద్రబాబును కలిసి నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులు విడుదల చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. దొనకొండను పారిశ్రామిక కారిడార్‌గా అభివృద్ధి చేసేందుకు

2లో

# రైతన్నలకు శుభవార్త..

## ధాన్యం అమ్మిన రోజునే ఖాతాల్లో డబ్బులు.



**అమరావతి, నవంబర్ 06 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** ఆంధ్రప్రదేశ్‌లో ధాన్యం అమ్ముతున్న రైతులకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అత్యంత శుభవార్తను ప్రకటించారు. రైతులు తమ ధాన్యాన్ని విక్రయించిన అదే రోజు వారి బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేసేందుకు ప్రభుత్వం పకడ్బందీగా ఏర్పాట్లు చేసింది. ఈ నిర్ణయం రైతుల ఆర్థిక అవసరాలకు తక్షణ ఊరటనిస్తుంది. గతంలో రోజుల తరబడి డబ్బుల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉండేది, కానీ ఈ నూతన విధానంతో వారి కష్టం వెంటనే ఫలితాన్ని ఇస్తుంది.

ఈ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకురావడం కోసం ప్రభుత్వం మొత్తం 35 బ్యాంకులతో ఒప్పందాలు కుదుర్చుకుంది. చెల్లింపుల ప్రక్రియలో వేగాన్ని, పారదర్శకతను పెంచేందుకు రోజుకు నాలుగు సార్లు డబ్బులు పంపేలా సమయాలను నిర్ణయించారు. అవి మధ్యాహ్నం 12 గంటలకు, 2 గంటలకు, సాయంత్రం 4 గంటలకు, మరియు 7 గంటలకు. దీని ప్రకారం, రైతు ధాన్యం అమ్మిన తరువాత కొన్ని గంటల్లోనే, అంటే కొన్ని సందర్భాల్లో కేవలం 2 గంటల్లోనే, వారి ఖాతాలోకి సొమ్ము జమ అవుతుంది. ఈ రోజువారీ తక్షణ చెల్లింపుల ప్రక్రియ సెలవు రోజుల్లో మాత్రం

2లో

# జాతీయ గీతం 'వందేమాతరానికి' 150 ఏళ్లు.. నేటి నుంచే ఉత్సవాలు..



జాతీయ గీతం 'వందేమాతరానికి' 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ప్రత్యేక ఉత్సవాలు నిర్వహించనుంది. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి ఇప్పటికీ జాతీయ గౌరవాన్ని, ఐక్యతను పెంపొందిస్తున్న వందేమాతర గీతం 150 సంవత్సరాల వేడుకలు 2025 నవంబర్ 7 నుంచి 2026 నవంబర్ 7 వరకు ఏడాది పొడవునా దేశవ్యాప్తంగా జరగనున్నాయి. 2025 నవంబర్ 7వ తేదీన ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో ప్రారంభోత్సవ వేడుకలు జరగనున్నాయి. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. 150 ఏళ్ల మహోన్నత చరిత్ర..

2లో

## రైతన్నలకు శుభవార్త.. ధాన్యం అమ్మిన రోజునే ఖాతాల్లో డబ్బులు.

అమలు కాదు. ఎందుకంటే, ఆ రోజుల్లో పేమెంట్ గేట్‌వేలు పనిచేయకపోవడం వల్ల ఆ రోజు డబ్బులు చెల్లించబడవు. సెలవు అనంతరం మరుసటి రోజు ఆ బకాయి మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, ధాన్యం కొనుగోలు ప్రక్రియ సులభంగా, పారదర్శకంగా జరిగేలా ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టింది.

ధాన్యం అమ్మిన రోజునే డబ్బులు అందుతుండటం వలన రైతులు తమ తక్షణ అవసరాలు తీర్చుకోవడానికి, చేసిన అప్పులు తీర్చుకోవడానికి, లేదా ఇతర వ్యవసాయ పెట్టుబడుల కోసం ఇతరులపై ఆధారపడాల్సిన అవసరం తగ్గుతుంది. ఈ నిర్ణయం ముఖ్యంగా చిన్న మరియు సన్నకారు రైతులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని, వారి ఆర్థిక భారాన్ని గణనీయంగా తగ్గిస్తుందని మంత్రి నాదెండ్ల మనోహర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## రోడ్ల అభివృద్ధికి నిధులు విడుదల చేయండి

కృషి చేస్తున్నందుకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు ఇప్పటికే ప్రతిష్టాత్మకమైన రక్షణరంగ సంస్థ, క్యాన్సర్ రీసర్చ్ సెంటర్, సోలార్ పవర్ ప్రాజెక్ట్ పరిశ్రమల ఏర్పాటుచేయిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే, దర్శి నియోజకవర్గంలో నిలచిన పలు అభివృద్ధి కార్యక్రమాల పునర్మిర్మాణానికి నిధులు విడుదల చేసినందుకు కృతజతలు తెలిపారు. మిగిలిన ప్రాజెక్టులైన జాతీయ డ్రైవింగ్ శిక్షణా కేంద్రం, కోల్డ్ స్టోరేజీ, ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు భనన నిర్మాణాలు, తదితర ప్రాజెక్టులకు నిధుల విడుదల చేయాలని కోరగా సీఎం సానుకూలంగా స్పందించి భరోసా ఇచ్చినట్లు డాక్టర్ లక్ష్మి తెలిపారు.

## జాతీయ గీతం 'వందేమాతరానికి' 150 ఏళ్లు.. రేపటినుంచే ఉత్సవాలు..

బంకించంద్ర ఛటర్జీ రచించిన జాతీయ గేయం 'వందేమాతరం' 2025 నాటికి 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుంది. 1875 నవంబర్ 7వ తేదీన అక్షయ నవమి పర్వదినం సందర్భంగా దీనిని రచించినట్లు చెబుతారు. ఆయన నవల 'ఆనందమఠ్'లో మొదటగా ఈ గేయం వెలుగు చూసింది. ఈ నవల అప్పట్లో 'బంగదర్శన్' అనే సాహిత్య పత్రికలో ధారావాహికగా వెలువడింది. ఆ తర్వాత 1882లో ఒక ప్రత్యేక పుస్తకంగా వచ్చింది.


భారత్ భారీ సామాజిక, సాంస్కృతిక, రాజకీయ మార్పులకు లోనవుతున్న కాలమది. జాతీయ గుర్తింపు భావన, వలస పాలనపై ప్రతిఘటన పెరుగుతున్న ఆ కాలంలో వందేమాతరం.. మాతృభూమిని బలం, శ్రేయస్సు, దైవత్వానికి ప్రతీకగా మార్చింది. జాతీయ సమైక్యత, ఆత్మగౌరవాన్ని పెంపొందించింది. తర్వాత కొద్ది కాలంలో ఇది దేశభక్తికి శాశ్వత చిహ్నంగా మారింది. 1950 జనవరి 24న రాజ్యాంగ సభ అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్.. వందేమాతరం స్వాతంత్ర్య పోరాటంలో చారిత్రక పాత్ర పోషించిందని ప్రకటిస్తూ, జాతీయ గీతం జనగణమనతో సమానంగా వందేమాతరానికి గౌరవం ఇచ్చారు.

## మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన పాల్గొన్న ఎస్సై అల్లు రెడ్డి



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు మండలంలోని పాటిబండ్ల ఆర్ సీఎం స్కూల్లో మరియు పెదకూరపాడు గ్రామంలోని కాకతీయ ప్రైవేట్ స్కూల్లో డ్రగ్స్ పై గురువారం అవగాహన కార్యక్రమం పాల్గొన్న పెదకూరపాడు మండల ఎస్సై అల్లు రెడ్డి .ఈ సందర్భంగా ఎస్సై అల్లు రెడ్డి మాట్లాడుతూ మత్తు పదార్థాల వల్ల జీవితాలు నాశనం అవుతాయని , యువత చెడు వ్యసనాలకు లోను కాకుండా ఉండాలని, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పిల్లలపై ప్రత్యేక దృష్టి సరించాలని, అన్నారు . అనవసరమైన వ్యసనాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దు అని హితవు పలికారు . ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, యానాది, దశరథ నాయక్, తదితరులు పాల్గొన్నారు

## ప్రవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ తరగతులతో ఉత్తమ బోధన






**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు మండలం లింగంగుంట్ల గ్రామంలో ఎంపీపీ ఎస్, మోడల్ స్కూల్లో విద్యార్థులకు డిజిటల్ తరగతులతో ఉత్తమ బోధన అందిస్తున్న మాస్టర్ న్యామతుల్లా . ఒకటి నుండి ఐదు దాకా ఉత్తమ ప్రమాణాలతో నాణ్యమైన విద్య డిజిటల్ తరగతులతో ప్రభుత్వ పాఠశాలల్లో ఉండటం అభినందనీయం అని గ్రామస్తులు తెలిపారు . ఇటీవల మాస్టారు ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకోనీ లింగంగుంట్ల గ్రామానికి రావడం సంతోషమని పలువురు కాలనీవాసులు తెలిపారు .

## కోసూరు సబ్ రిజిస్టర్ కార్యాలయం పై ఏసీబీ నిఘా

**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు కోసూరు న్యూస్ :** క్రోసూరు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో బోకర్లే డాక్యుమెంట్ రైటర్లు . పొలం స్థలం, వివిధ రిజిస్ట్రేషన్ల కూ సంబంధించిన మొత్తం ఖర్చు అంతా కాంట్రాక్టు ఒప్పందం డాక్యుమెంట్ రైటర్లు ఒప్పుకొని రిజిస్ట్రేషన్ వివరాలు రిజిస్టర్ వద్దకు తీసుకెళ్లి రిజిస్టర్ చేస్తే పొలానికి గాని స్థలానికి ఎంత ఏందీ అనే మొత్తం రిజిస్టర్ తో మాట్లాడుకొని రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని ప్రజలు అంటున్నారు . వచ్చిన దానిని డాక్యుమెంట్ రైటర్లు రిజిస్టర్ పంచుకుంటున్నారన్నారు . దీనిపై ఏసీబీ నిఘా ఉ ందని నిఘా వర్గాలు చెబుతున్నాయి . ఇంతవరకు పెదకూరపాడు నియోజకవర్గానికి ఏసీబీ అధికారులు రాలేదు . ఎక్కువ అవినీతి ఉన్న పెదకూరపాడు నియోజకవర్గంలో గత రెండు రోజుల నుండి రాష్ట్రంలో ఏకకాలంలో శోధాలు నిర్వహిస్తున్న ఏసీబీ అధికారులు పెద్దకూరపాడు నియోజకవర్గంపై దృష్టి పెట్టాలని ప్రజలు అంటున్నారు . పెదకూరపాడు నియోజకవర్గంలో అమరావతి, క్రోసూరు, పెదకూరపాడు మండలాలలో రిజిస్టర్ ఆఫీసులు ఉండగా కోసూరు రిజిస్టర్ ఆఫీస్ సిబ్బంది ఎక్కువగా ప్రజల నుండి వేల నుండి లక్షల వసూలు చేస్తున్నట్టు రిజిస్ట్రేషన్ల శాఖ 1064 టోల్ ఫ్రీ నెంబర్ కి సమాచారం వెళ్ళినట్టు తెలుస్తుంది . ఈరోజు రేపు ఎల్లుండో సోదాలు జరుగుతాయని నిఘావర్గాలు అంటున్నాయి



. మరోపక్క ఏసీబీ శోధాలు అనే సమాచారంతో ఎప్పుడూ ప్రజలతో కలకల్లాడే రిజిస్టర్ ఆఫీసులు నిర్మానుషంగా మారిపోయాయి . డాక్యుమెంట్ రైటర్ లు రిజిస్టర్ ఆఫీస్ వద్ద ముందే గదులుకి తాళాలు వేసి వెళ్లిపోయారు .

## హెవీ టిప్పర్ల వేగానికి అధికారులు అడ్డుకట్ట వేయలేరా



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : ఒ**కపక్క రాష్ట్రంలో యాక్సిడెంట్లు మరోపక్క పెదకూరపాడు నియోజకవర్గంలో దూసుకుపోతున్న హెవీ ఇసుక టిప్పర్లు . అరచేతి గుప్పెట్లో ప్రజల ప్రాణాలు ప్రజల ప్రాణాలకు రక్షణ లేదా , అతివేగానికి అధికారులు అడ్డుకట్ట వేయలేరా, నిత్యం ప్రజలతో కిటకిటలాడే పెదకూరపాడు సత్తెనపల్లి ప్రధాన రహదారిలో పెదకూరపాడు గ్రామంలో నుండి హెవి ఇసుక టిప్పర్లు అతి వేగంగా వెళుతున్నాయి . ప్రజలు భయభ్రాంతులకి గురవుతున్నారు . సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## పంచాయతీ కార్యదర్శులు పారిశుద్ధంపై దృష్టి సారించాలి ఎంపీడీవో సాయి లీల



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు మండలంలో పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో పారిశుధ్యం పై దృష్టి సారించాలని పెదకూరపాడు మండల అభివృద్ధి అధికారి సాయి లీల గురువారం అన్నారు . ఇటీవల కురిసిన తుఫాను వల్ల గ్రామాలలో పారిశుధ్యం ఎక్కువగా ఉండటం వల్ల దోమలు వ్యాప్తి చెందే అవకాశముంది అని అన్నారు . పంచాయతీ సిబ్బంది అప్రమత్తమై బ్లీచింగ్ దోమల మందు చెల్లించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు . ఎవరైనా ఆదేశాలను బేకతారు చేస్తే చర్యలు కఠినంగా ఉంటాయన్నారు .

## నరకానికి మార్గం గుంటూరు రోడ్డు



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు నుండి గుంటూరు వెళ్ళే రోడ్డు నరకానికి మార్గంగా తయారయింది సింగిల్ రూట్ కావడంతో ఎదురు ఎదురు వస్తున్న వాహనాలతో యాక్సిడెంట్లు జరిగే ప్రమాదం ఉందని ప్రజలు భయపడుతున్నారు రోడ్డు పక్కన మార్జిన్లు కూడా నీటి గుంటలమయంగా మారడంతో వాహనాలు పక్కకు తొలగటానికి వీలు లేకుండా ఉంది సంబంధిత అధికారులు దృష్టి పెట్టి సమస్యను తీర్చవలసిందిగా ప్రజలు కోరుతున్నారు

## అబ్దుల్ భాషా కి చెక్కు అందించిన ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం :** అనారోగ్యం కారణంగా ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న , మేడికొండూరు మండలం సిరిపురం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త అబ్దుల్ బాషా కి సీఎం నారా చంద్రబాబు నాయుడు 2లక్షల50వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని అందించారు . ఆ చెక్కును తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ చేతులు మీదుగా కార్యకర్త కు గురువారం అందజేశారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యకర్తలకు, పేదలకు అండగా తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు ఉంటుందని చెప్పారు . ప్రభుత్వాన్ని అన్ని వర్గాల ప్రజలు ఆదరిస్తున్నారని అన్నారు . రాష్ట్రానికి సమర్ధుడైన నాయకుడు చంద్రబాబు గారని తెలిపారు . నాయకులు తదితరులు ఉన్నారు.

## కోరుకొండ బౌద్ధ ఉత్సవానికి ప్రతి గ్రామం నుండి వేలాదిగా తరలి రావాలి.

### దళిత నాయకుడు బత్తిన రామకృష్ణ.



గోకవరం నవంబర్ 06 క్రైమ్ కౌంటర్ ప్రతినిధి రేపు 8వ తేదీ,హో శనివారం, జరగనున్న కోరుకొండ – కాపవరం బౌద్ధ వారసత్వ ఉత్సవం కు వివిధ గ్రామాలలో ఉన్న దళితులు దళిత నాయకులు అంబేద్కర్ అభిమానులు తరలిరావాలని మండల దళిత నాయకులు బత్తిన రామకృష్ణ పిలుపునిచ్చారు. గురువారం గోకవరంలో మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. రాజానగరం నియోజకవర్గం కోరుకోండ కాపవరం లో శనివారం జరగనున్న బౌద్ధోత్సవం కి భారత రాజ్యాంగ సృష్టికర్త దళితుల దైవం డా. అంబేద్కర్ గారి ముని మనువడు ఉపాసక డా. రాజారత్న అశోక్ అంబేద్కర్ ముఖ్య అతిధులుగా హాజరవుతున్నారని. స్థానిక ప్రజా ప్రతి నిధులు వస్తున్నారని, అంబేద్కర్ అభిమానులు ఈ బౌద్ధోత్సవాన్ని విజయవంతం చేసి అంబేద్కర్ వారసులుగా మన ఐక్యతను చాటాలని గోకవరం మండల దళిత నాయకుడు బత్తిన రామకృష్ణ కోరారు. బూరుపూడి గేటు నుండి కోరుకొండ కాపవరంలో బౌద్ధ క్షేత్రాలవరకు భారీ సంఖ్యలో ర్యాలీ అదేవిధంగా 130 మీటర్ల నీలిరంగు జెండాతో స్వాగతం పలకడానికి ఏర్పాట్లు చేయడం జరిగిందని, తప్పనిసరిగా ఈ సమావేశానికి దళిత సోదరులు బీసీ సోదరులు అంబెద్కర్ అభిమానులు పలు సంఘాల నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని బత్తిన రామకృష్ణ కోరారు.

## కోరుకొండ సాయిబాబా ఆలయం వద్ద ఘనంగా అన్న సమారాధన కార్యక్రమం

**అన్న సమారాధనకు కంబాల 1,50,000 రూపాయలు విరాళం**





బిగోకవరం నవంబర్ 06 క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కోరుకొండ గ్రామంలోని ఇండియన్ పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న సాయి బాబా ఆలయం వద్ద కార్తీక మాసం సందర్భంగా విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ అన్న సమారాధన కార్యక్రమానికి కంబాల శ్రీనివాసరావు 1,50,000 రూపాయలు విరాళం అందజేశారు. కోరుకొండ పరిసర ప్రాంతాలు, చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తుల తరలివచ్చి, ఈ కార్యక్రమంలో పాల్గొని, స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కంబాల శ్రీనివాసరావు అందుబాటులో లేనప్పటికి ఆయన ఆదేశాల మేరకు రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, సిబ్బంది ఈ కార్యక్రమానికి హాజరైయ్యారు. తొలిత ఆలయంలో స్వామివారి దర్శించుకుని, భక్తులకు తీర్థ ప్రసాదాలు వడ్డించి, స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు బీజేపీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళ సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీలో నిజాయితీగా ఉన్న వెన్నకి పదవి దక్కదా



క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు ఉమ్మడి గుంటూరు జిల్లా (స్పెషల్ కరస్పాండెంట్) : నీతి నిజాయితీతో తెలుగుదేశం పార్టీలో గత 40 సంవత్సరాలుగా ఉంటూ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతూ ఉమ్మడి గుంటూరు జిల్లాలో పార్టీని బలోపేతం చేస్తున్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెదకూరపాడు నియోజకవర్గానికి చెందిన వెన్న సాంబశివరెడ్డికి తెలుగుదేశం పార్టీలో ఎందుకు పదవి దక్కటం లేదని ఆయన అభిమానులు ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రజలు బహిరంగంగా మాట్లాడుకుంటున్నారు . కూటమి ప్రభుత్వం వచ్చి సంవత్సరం అయినా గుంటూరు మిర్చి యార్డు చైర్మన్ ప్రభుత్వం పరిధిలో ఉండటం కన్నా వెన్న ఇచ్చినట్లయితే బాగుండేదే కదా అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు వెన్న అభిమానులు అంటున్నారు . ఉమ్మడి గుంటూరు జిల్లాలో రెడ్డి వర్గానికి తెలుగుదేశం పార్టీ ఏ పదవి ఇచ్చింది లేదని ఇకనైనా సాంబశివరెడ్డిని ఆయన పార్టీకి చేసిన సేవలను లోకేష్ బాబు చంద్రబాబు గుర్తుంచుకొని మిర్చి యార్డ్ పదవి మరలా ఇవ్వాలని ఆయన అభిమానులు సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అంటున్నారు . వెన్న సాంబశివరెడ్డి తెలుగుదేశం పార్టీ కోసం ఉన్న ఆస్తి అంతా ఊడ్చి పెట్టారు . సీనియర్లను మర్చిపోతే పార్టీకి నష్టం వాటిల్లతోందని కార్యకర్తలు అంటున్నారు . ఇప్పటికైనా వెన్నా సాంబశివరెడ్డి చిన్న పిల్లవాడిలాగా ఉమ్మడి గుంటూరు జిల్లాలో పార్టీ కార్యక్రమాలకి అన్నిటికీ హాజరవుతారు . మొన్న పెదకూరపాడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ గెలుపునకు శ్రాయ శక్తుల కృషి చేశారు . ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కూడా చంద్రబాబును లోకేష్ బాబు వద్దా గట్టిగా పట్టుబట్టి వెన్నా పదవికి రావటానికి కృషి చేయాలని పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కూడా అంటున్నారు .

## జనం మెచ్చిన నేత అన్న కొమ్మలపాటి ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు







క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా : జనం మెచ్చిన నేతగా రాష్ట్రంలో కొమ్మాలపాటి శ్రీధర్ అన్న పేరు నిలిచిపోతుందని నరసరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు చదలవాడ అరవింద్ బాబు గురువారం అన్నారు . పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో ఘనంగా కొమ్మాలపాటి శ్రీధర్ జన్మదిన వేడుకలు .

ముఖ్యఅతిథిగా పాల్గొన్న నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు .

పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా టీడీపీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు . పుట్టినరోజు కేక్ కట్ చేసి కొమ్మలపాటికి శుభాకాంక్షలు తెలిపారు . ఈ వేడుకల్లో ఉమ్మడి కూటమి నాయకులు, టీడీపీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పార్టీ జెండాలు రెపరెపలాడి, నినాదాలతో కార్యాలయం సంబరాల మయమైంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ కొమ్మాలపాటి శ్రీధర్ గారు పార్టీకి అంకితమైన నాయకుడు . పెదకూరపాడు నియోజకవర్గంలో గతంలో ఎమ్మెల్యేగా పనిచేసి, ఇప్పుడు జిల్లా అధ్యక్షులుగా టీడీపీని బలోపేతం చేస్తున్నారు . వారి సేవలు మరువలేనివి అని కొనియాడారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు టీడీపీ డాక్టర్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, పురపాలక సంఘం మాజీ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా, బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కపలవాయి విజయకుమార్, నాయి బ్రాహ్మణ రాష్ట్ర వెల్ఫేర్ డైరెక్టర్ మద్దిరాల గంగాధర్ , నరసరావుపేట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గట్టుపల్లి సత్యనారాయణ, జిల్లా కార్యాలయం ఇన్చార్జి గొట్టిపాటి జనార్ధన బాబు, గోపువారిపాలెం సర్పంచ్ గోనుగుంట్ల శ్రీనివాసరావు, టిడిపి మహిళా అధికార ప్రతినిధి కనుమూరి అనంతలక్ష్మి, జనసేన, బీజేపీ కూటమి భాగస్వామ్య నేతలు, మండల అధ్యక్షులు, యువకులు, మహిళా విభాగం ప్రతినిధులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు అనంతరం స్వీట్లు పంచారు .

## ఘనంగా పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ జన్మదిన వేడుకలు



క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : కొమ్మలపాటి శ్రీధర్ స్వంత గ్రామమైన పెదకూరపాడు గ్రామంలో ఆయన బర్త్డే వేడుకలను అభిమానులు గురువారం ఘనంగా నిర్వహించారు . అభిమానులు సంబరాలతో కేకులు కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు జనం మెచ్చిన నేతగా ప్రజల హృదయాలలో కొమ్మాలపాటి స్థానం ఎప్పటికీ పదిలం అని నాయకులు అన్నారు . ఈ కార్యక్రమంలో కార్యకర్తలు అభిమానులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వర్షాలకు రోడ్లు ఛిద్రం



కనిగిరి, నవంబరు 6: మొంథా తుఫా న్ ప్రభావంతో ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లు ఛిద్ర మయ్యాయి. దీంతో రవాణా రాకపోకలకు ఇబ్బందిగా మారింది. కనిగిరి నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్ళే జాతీయ, ఆర్అండ్బీ రోడ్లలో పెద్దపెద్ద గుంతలు పడ్డాయి. గుంతలలో వర్షపు నీరు నిలబడి రోడ్లు ధ్వంసమయ్యాయి. దీంతో వాహనచోదకులకు ఇబ్బంది గా మారి నానా అవస్థలు పడుతున్నారు.

గత వైసీపీ ప్రభుత్వం రోడ్ల గురించి పట్టించుకో లేదు. కనీసం తట్ట మట్టిపోసిన దాఖలాలు లేవు. దీంతో రోడ్లపై చాలాచోట్ల గుంతలు ఏర్పడి ఇబ్బందిగా మారిం ది. పట్టణ సమీపంలోని కనిగిరి నుంచి పొదిలి వెళ్ళే 565 జాతీయ రహదారి రోడ్డులో కాశిరెడ్డి కాలనీ, దే వాంగనగర్ వద్ద వర్షాలకు రోడ్డుపై ఉన్న గుంతల లో నీరు నిలిచి రోడ్డంతా కోసుకుపోయింది. కనిగి రి నుంచి కొత్తూరు మీదుగా పామూరు వైపు వెళ్ళే 565జాతీయ రహదారి రోడ్డంతా పాడైంది. కనిగిరి నుంచి తాళ్ళూరు, గుడిపాడు వెళ్ళే రోడ్డు అధ్వానం గా మారింది.– కనిగిరి నుంచి సీఎస్పురం డీజీపేట వెళ్ళే 14, 15, 16కి.మీ వద్ద రోడ్డు మార్గం వర్షాలకు తారు లేచిపోయి గుంతలు పడ్డాయి. ఊళ్ళపాలెం – వే ములపాడు (ఓవీ రోడ్డు)లోని చినఇర్లపాడు, ఏబీఆర్ కళాశాల, కస్తూర్బాగాంధీ స్కూల్, శంఖవరం, ఫైర్ స్టేషన్, ఆర్టీసీ డిపో డౌన్ రోడ్డంతా పెద్ద గుంతలు పడి వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. అలాగే, మొగళ్ళూరు –వేములపాడు రోడ్డులోని 92కి.మీ వద్ద, నాగిరెడ్డిపల్లి– మారంరెడ్డిపల్లి మార్గంలో 81, 82, 83 కి.మీ వద్ద రోడ్డంతా పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. వాటి లో నీరు నిలిచి వాహనాల రాకపోకలక, ప్రజలకు, వా హన చోదకులకు ఇబ్బందిగా మారింది. రాత్రి సమ యాల్లో రోడ్డుపై పడిన గుంతలు కనిపించక ప్రమా దాలు జరుగుతున్నాయి. రోడ్ల దుస్థితిపై ఉన్నతాధికారులకు నివేదించాం

## ఆర్టీసీ బస్సులో మంటలు.. ప్రయాణికులు సేఫ్

పార్వతీపురంమన్యం, నవంబర్ 6: తెలుగు రాష్ట్రాల్లో వరుసగా జరుగుతున్న బస్సు ప్రమాదాలతో ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్నారు. ఇటీవల ఏపీలోని కర్నూలు జిల్లాలో జరిగిన బస్సు దగ్ధం ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘటనలో చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దుర్ఘటనను మరువక ముందే రాష్ట్రంలోని పలు చోట్ల బస్సు ప్రమాదాలు జరిగాయి. కానీ ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. ఇప్పుడు తాజాగా పార్వతీపురం మన్యం జిల్లాలో మరో బస్సు ప్రమాదం జరిగింది. నడిరోడ్డుపై ఒడిశాకు చెందిన ఆర్టీసీ బస్సు మంటల్లో కాలిబూడిదైంది.జిల్లాలోని పాచిపెంట మండలం రొడ్డవలస సమీపంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. విశాఖపట్నం నుంచి జైపూర్ వెళ్తున్న ఒడిశా ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైంది. ఆంధ్రా–ఒడిశా సరిహద్దులో బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వెంటనే గుర్తించిన డ్రైవర్ ప్రయాణికులను అలర్ట్ చేశాడు. బస్సంతా మంటలు వ్యాపించక ముందే ప్రయాణికులు అప్రమత్తమై కిందకు దిగి ప్రాణాలు కాపాడుకున్నారు. ఆ తరువాత మంటల్లో బస్సు పూర్తిగా దగ్ధమైంది. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అనంతరం ప్రయాణికులు వివిధ వాహనాల్లో తాము చేరాల్సిన గమ్యస్థానాలకు బయలుదేరి వెళ్లిపోయారు.కాగా.. ఆర్టీసీ బస్సు దగ్ధంపై మంత్రులు అచ్చెన్నాయుడు, సంధ్యారాణి స్పందించారు. ప్రమాదానికి గల కారణాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఘటనపై విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాల్సిందిగా మంత్రి సంధ్యారాణి అధికారులను ఆదేశించారు. అలాగే ప్రమాదంపై ఎస్పీతో మాట్లాడిన మంత్రి అచ్చెన్నాయుడు.. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరుగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

# సినిమా




## విజయ్-రష్మికల పెళ్లి ముహూర్తం ఫిక్స్!

టాలీవుడ్ లవ్ బర్డ్స్ విజయ్ దేవరకొండ-రష్మిక మందన్నా జోడీ మరో సారి ట్రెండ్ అవుతోంది. నెట్టింట వీరి పెళ్లి వార్తలు మళ్లీ గుప్పుమంటున్నాయి. ఇటీవలే వీరిద్దరికి ఎంగేజ్‌మెంట్ అయినట్లు వార్తలొచ్చాయి. అయితే ఈ విషయంలో ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటనైతే రాలేదు. కానీ రష్మిక, విజయ్ చేతులకు ఎంగేజ్మెంట్ రింగ్స్ ఉన్నాయని, త్వరలోనే పెళ్లిపీటలెక్కనున్నారని తెగ సంతోషపడిపోతున్నారు. ఇప్పుడు ఏకంగా వీరి పెళ్లి మూహూర్తంపై చర్చ మొదలైంది. విజయ్-రష్మికల పెళ్లి ఎప్పుడు? ఎక్కడ? అని తెగ చర్చ జరుగుతోంది. అలాగే సింపుల్ గా పెళ్లి చేసుకుంటారా? లేదా డెస్టినేషన్ వెడ్డింగా? అని సోషల్ మీడియాలో తెగ చర్చ నడుస్తోంది. కొందరైతే ఏకంగా పెళ్లి ముహూర్తం, వేదిక కూడా ఫిక్స్ చేశారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఈ జంట ఒక్కటి కానున్నారని సోషల్ మీడియాలో ఒక పోస్ట్ వైరలవుతోంది. 26వ తేదీన విజయ్-రష్మికల పెళ్లి ముహూర్తం ఫిక్స్ చేశారని ఇందులో ఉంది. అలాగే రాజస్థాన్ ఉదయ్‌పూర్‌లోని కోట ఈ గ్రాండ్ వెడ్డింగ్‌కు వేదిక కానుందని ఒక వార్త హల్ చల్ చేస్తోంది. మరి ఇందులో ఎంత నిజముందో తెలియదు కానీ ఇప్పుడీ వార్త నెట్టింట తెగ వైరలవుతోంది.

కాగా ఇటీవల ఓ టాక్ షోకు హాజరైన రష్మిక మందన్నా తన చేతికి ఉన్న ఉంగరాల గురించి ఆసక్తికర కామెంట్స్ చేసింది. తన చేతికి ఉన్న రింగ్స్ లో ఒకటి చాలా స్పెషల్ అని చెప్పింది. ఈ విషయంలో జనాలు ఏమనుకున్నా తనకు సంతోషమేనంది. తద్వారా విజయ్ తో తనకు నిశ్చితార్థం జరిగినట్లు చెప్పకనే చెప్పింది. ఇక సినిమాల విషయానికి వస్తే.. ఇటీవలే థామ సినిమాతో ఆడియెన్స్ ముందుకు వచ్చింది రష్మిక. హారర్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమా వంద కోట్లకు పైగానే కలెక్షన్లు రాబట్టింది. ఇక త్వరలోనే ది గర్ల్ ఫ్రెండ్ అనే మరో కొత్త సినిమాతో ఆడియెన్స్ ముందుకు రానుంది. రాహుల్ రవీంద్రన్ తెరకెక్కించిన ఈ సినిమా నవంబర్ 07న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో దసరా ఫేమ్ దీక్షిత్ శెట్టి హీరోగా నటిస్తున్నాడు.







## చిన్న వయసులోనే జుట్టు తెల్లబడుతుందా?..

నేటి ఆధునిక యుగంలో, చాలా మంది చిన్న వయసులోనే జుట్టు తెల్లబడటం అనే సమస్యను ఎదుర్కొంటున్నారు. ఒకప్పుడు, తెల్ల జుట్టు వృద్ధులకు మాత్రమే వస్తుందని చెప్పేవారు . కానీ ఇప్పుడు ఇది 18 నుండి 20 సంవత్సరాల మధ్య వయస్సు గల యువకులలో ఎక్కువగా కనిపిస్తుంది. జన్యుశాస్త్రం మాత్రమే కాకుండా, కొన్ని ముఖ్యమైన విటమిన్లు, ఖనిజాల లోపం కూడా ఈ సమస్యలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. అంతేకాకుండా, జీవనశైలి , ఆహారం, మానసిక ఒత్తిడి వంటి అంశాలు కూడా ఈ సమస్యకు దోహదం చేస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.విటమిన్లు, తెల్ల జుట్టు మధ్య సంబంధం ఏమిటి?

జుట్టు రంగు అనేది మెలనిన్ అనే వర్ణద్రవ్యంపై ఆదారపడి ఉంటుంది. ఈ వర్ణద్రవ్యం శరీరంలోని మెలనోసైట్ కణాల ద్వారా ఉత్పత్తి అవుతుంది. ఈ కణాలకు తగినంత పోషకాహారం అందనప్పుడు లేదా వాటి పనితీరు బలహీనపడినప్పుడు, మెలనిన్ ఉత్పత్తి తగ్గుతుంది. దీనివల్ల జుట్టు సహజంగానే దాని రంగును కోల్పోయి తెల్లగా కనిపిస్తుంది. కొన్ని విటమిన్ల లోపం వల్ల జుట్టు అకాల బూడిద రంగులోకి మారుతుంది.

విటమిన్ బి12 లోపం

జుట్టు తెల్లబడడానికి విటమిన్ బి12 లోపం కూడా ప్రధాన కారణమని తెలుస్తోంది. ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి, జుట్టు కుదుళ్లకు ఆక్సిజన్ రవాణాకు సహాయపడుతుంది. మన శరీరంలో ఈ విటమిన్ శాతం తక్కువగా ఉన్నప్పుడు, జుట్టు కుదుళ్లకు తగినంత పోషకాహారం అందదు, అలాగే మెలనిన్ ఉత్పత్తి ప్రక్రియ నెమ్మదిస్తుంది. వైద్యుల అభిప్రాయం ప్రకారం, విటమిన్ బి12 లోపం శాఖాహారులలో ఎక్కువగా కనిపిస్తుంది. ఎందుకంటే ఈ విటమిన్ ఎక్కువగా జంతు ఉత్పత్తులలో లభిస్తుంది. శాఖహారులు ఈ లోపాన్ని అధిగమించడానికి, గుడ్లు, పాలు, పుట్టగొడుగులు వంటి ఆహారాన్ని తీసుకోవాల్సి ఉంటుంది.

విటమిన్ డి లోపం

విటమిన్ డి ఎముకలకు మాత్రమే కాకుండా జుట్టు ఆరోగ్యానికి కూడా చాలా అవసరం. దీని లోపం జుట్టు కుదుళ్లను బలహీనపరుస్తుంది. మెలనిన్‌ను ప్రభావితం చేస్తుంది. ప్రస్తుత జనరేషన్ యువత ఎక్కువగా ఇంట్లోనే గడపడం కారణంగా వారికి సూర్యరశ్మి తగలదు. దీని కారణంగా వారు విటమిన్ డిని ఎక్కువగా పొందలేరు. ఒక అధ్యయనం ప్రకారం, విటమిన్ డి స్థాయిలు తక్కువగా ఉన్న పిల్లలలో జుట్టు అకాల బూడిద రంగులోకి మారే అవకాశం ఉంది. ఈ లోపాన్ని ఎదుర్కోవడానికి, ప్రతిరోజూ 15 నుండి 20 నిమిషాలు ఎండలో గడపడం ముఖ్యం. కొవ్వు చేపలు, పాల ఉత్పత్తులు, పుట్టగొడుగులు, తృణధాన్యాలు తినడం వల్ల కూడా ఈ సమస్యకు చెక్‌పెట్టవచ్చు.


దీన్ని ఎలా నివారించాలి?

తెల్ల జుట్టును నివారించడానికి, పాలు, పెరుగు, గుడ్లు, ఆకుకూరలు, గింజలు వంటి సమతుల్య ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం.

అవసరమైతే, మీ వైద్యుడు సూచించిన విధంగా మీరు విటమిన్ సప్లిమెంట్లను కూడా తీసుకోవచ్చు.

మీ సహజ విటమిన్ డి అవసరాలను తీర్చడానికి ఎండలో కొంత సమయం గడపడానికి ప్రయత్నించండి.

ధూమపానం, ఒత్తిడిని నివారించడానికి ప్రయత్నించండి ఎందుకంటే ఇవి మెలనిన్‌ను కూడా ప్రభావితం చేస్తాయి, దీనివల్ల జుట్టు బూడిద రంగులోకి మారుతుంది.



## రాత్రి పడుకునే ముందు బొప్పాయి తింటే ఊహించని అద్భుతాలు..

కొంతమంది ఉదయం, మరికొందరు సాయంత్రం పండ్లు తీసుకోవడానికి ఇష్టపడతారు. అయితే పడుకునే ముందు మీ ఆహారంలో బొప్పాయిని చేర్చుకోవడం వలన మీ శరీరానికి అనేక అద్భుతమైన ప్రయోజనాలు లభిస్తాయని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్ పుష్కలంగా ఉండే బొప్పాయిని రాత్రిపూట తినడం వలన ఆరోగ్యంపై కలిగే ప్రభావాలు ఇక్కడ వివరంగా ఉన్నాయి.

మెరుగైన జీర్ణక్రియకు సహాయం

బొప్పాయిలో పపైన్ అనే శక్తివంతమైన ఎంజైమ్ ఉంటుంది, ఇది ఆహారంలోని ప్రొటీన్లను విచ్ఛిన్నం చేసి, జీర్ణక్రియను సులభతరం చేస్తుంది. రాత్రి భోజనం తర్వాత బొప్పాయి తినడం వలన జీర్ణ ప్రక్రియ సాఫీగా జరిగి, మీరు కడుపులో గ్యాస్, అసిడిటీ లేదా మలబద్ధకం వంటి సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు. పపైన్, జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

బరువు తగ్గడం

మీరు బరువు తగ్గాలనుకుంటే, రాత్రిపూట బొప్పాయిని ఆహారంలో చేర్చుకోవడం ఒక తెలివైన ఎంపిక. ఇందులో కేలరీలు తక్కువగా, ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది చాలా సేపు కడుపు నిండుగా ఉంచుతుంది. దీనివలన రాత్రి ఆలస్యంగా లేదా నిద్రకు ముందు అనారోగ్యకరమైన చిరుతిండి తినాలనే కోరిక తగ్గుతుంది. బొప్పాయి మీ శరీర జీవక్రియను వేగవంతం చేయడానికి సహాయపడుతుంది. ఇది కొవ్వును కరిగించడానికి తోడ్పడుతుంది.

## దీప్తి శర్మ, మెగ్ లానింగ్‌కు షాక్

మహిళల ప్రీమియర్ లీగ్ 2026 సీజన్‌కు సంబంధించిన రిటెన్షన్ లిస్ట్ విడుదలైంది. నవంబర్ 6, గురువారం రిటెన్షన్ గడువు ముగియడంతో అన్ని ఫ్రాంఛైజీలు తాము అట్టిపెట్టుకున్న, విడుదల చేసిన ఆటగాళ్ల వివరాలను ప్రకటించాయి. ఈసారి రిటెన్షన్స్‌లో కొన్ని సంచలన నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా ఇటీవలి మహిళల ప్రపంచకప్‌లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్?గా నిలిచిన దీప్తి శర్మతో పాటు, ఢిల్లీ క్యాపిటల్స్ మాజీ కెప్టెన్ మెగ్ లానింగ్ను కూడా వారి వారి జట్లు విడుదల చేయడం అందరినీ ఆశ్చర్యపరిచింది. డబ్ల్యూపీఎల్ 2026 మెగా వేలం ఈ నెలాఖరు (నవంబర్ 27)లో జరగనుంది. ఈ సందర్భంగా ఏ జట్టు ఎంత మందిని రిటైన్ చేసుకుంది, విడుదలైన స్టార్ ప్లేయర్‌ల వివరాలు చూద్దాం.

మహిళల ప్రీమియర్ లీగ్ 2026 కోసం రిటెన్షన్ గడువు ముగిసింది. ఈసారి గరిష్టంగా ఐదుగురు ఆటగాళ్లను అట్టిపెట్టుకునే అవకాశం ఉన్నప్పటికీ, ఫ్రాంఛైజీలు కొన్ని అనూహ్య నిర్ణయాలు తీసుకున్నాయి. ప్రపంచకప్‌లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్?గా నిలిచిన దీప్తి శర్మతో పాటు, సౌతాఫ్రికాను ఫైనల్ వరకు తీసుకెళ్లిన లారా వోల్వార్ట్, ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఫైనల్‌కు చేర్చిన కెప్టెన్ మెగ్ లానింగ్?లను వారి జట్లు విడుదల చేయడం గమనార్హం.

ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు గరిష్టంగా ఐదుగురు ఆటగాళ్ల చొప్పున రిటైన్ చేసుకున్నాయి. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు నలుగురు ఆటగాళ్లను, గుజరాత్ జెయింట్స్ ఇద్దరు ఆటగాళ్లను రిటైన్ చేసుకోగా, యూపీ వారియర్స్ కేవలం ఒక్కే ఒక్క ప్లేయర్?ను మాత్రమే అట్టిపెట్టుకుంది. ఫ్రాంఛైజీలు అట్టిపెట్టుకున్న ఆటగాళ్లు, వారికి కేటాయించిన సొమ్ము వివరాలు తెలుసుకుందాం.

ముంబై ఇండియన్స్ టీమ్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (రూ. 2.5 కోట్లు), హీలీ మాథ్యూస్ (రూ. 1.75 కోట్లు), నట్-సైవర్ బ్రంట్ (రూ. 3.5 కోట్లు)తో సహా ఐదుగురిని రిటైన్ చేసుకుంది. ఇక్కడ గమనించదగ్గ విషయం ఏమిటంటే, ప్రపంచకప్ అందించిన కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ కంటే ఇంగ్లాండ్ క్రికెటర్ నట్ సైవర్-బ్రంట్‌కే ఎక్కువ ధర కేటాయించారు.

మెగ్ లానింగ్‌ను రిలీజ్ చేసిన ఢిల్లీ.. ఎనాబెల్ సదర్లాండ్, మారిజన్నె కాప్, జెమిమా రోడ్రిగ్స్, షెఫాలీ వర్మ, నిక్కీ ప్రసాద్ లను రిటైన్ చేసుకుంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్మృతి మంధాన (రూ. 3.5 కోట్లు), ఎలిస్ పెర్రీ (రూ. 2 కోట్లు), రిచా ఘోష్, శ్రేయాంక పాటిల్ లను అట్టిపెట్టుకుంది.

ఈ మెగా వేలం ప్రక్రియ నవంబర్ 27, 2025న నిర్వహించనున్నట్లు సమాచారం. జట్లకు ఆర్టీఎం కార్డుల విషయంలో పెద్ద తేడాలు ఉన్నాయి. ఆర్టీఎం కార్డులు ఏ జట్టుకు అందుబాటులో లేవు. గతంలో ఉన్న నియమం ప్రకారం.. యూపీ వారియర్స్ 4 ఆర్టీఎం కార్డులతో, గుజరాత్ జెయింట్స్ 3 ఆర్టీఎం కార్డులతో, ఆర్సీబీ 1 ఆర్టీఎం కార్డుతో వేలంలోకి దిగనున్నాయి. ఎంఐ, డీసీలకు మాత్రం ఎలాంటి ఆర్టీఎం కార్డులు అందుబాటులో లేవు. డబ్ల్యూపీఎల్ చరిత్రలో మొదటిసారి ముంబై ఇండియన్స్, రెండోసారి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, మూడోసారి (2025) మళ్లీ ముంబై ఇండియన్స్ టైటిల్ గెలిచాయి.




## 11 డాట్ బాల్స్, 117 స్ట్రైక్ రేట్..

టీమిండియా యంగ్ టాలెంటెడ్ ఓపెనర్ శుభ్‌మన్ గిల్ ప్రస్తుతం గడ్డు కాలాన్ని ఎదుర్కొంటున్నాడు. ముఖ్యంగా వైట్‌బాల్ క్రికెట్‌లో ఈ స్టార్ బ్యాటర్ నిలకడగా విఫలమవుతున్నాడు. ఆస్ట్రేలియా పర్యటనలోనూ గిల్ పేలవ ప్రదర్శన కొనసాగింది. నాల్గవ టీ20 మ్యాచ్‌లో గిల్ జట్టు తరఫున అత్యధిక పరుగులు (46) చేసినా, తన స్లో బ్యాటింగ్ కారణంగా విమర్శల పాలవుతున్నాడు. వరుసగా 14 ఇన్నింగ్స్‌లలో 50 పరుగుల మార్కును చేరుకోలేకపోయిన గిల్‌పై, టీ20 ఫార్మాట్‌లో అతని స్థానంపై ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి.టాలెంటెడ్ బ్యాటర్ అయినప్పటికీ శుభ్‌మన్ గిల్ ప్రస్తుతం పేలవమైన ఫామ్‌తో పోరాడుతున్నాడు. ముఖ్యంగా లిమిటెడ్ ఓవర్ల ఫార్మాట్‌లో అతని నిలకడ లోపించింది. ఆస్ట్రేలియా సిరీస్‌లో గిల్ వరుసగా ఏడోసారి హాఫ్ సెంచరీ చేయడంలో విఫలమయ్యాడు. గత కొన్ని టోర్నమెంట్‌లను పరిగణనలోకి తీసుకుంటే, అతను మొత్తం 14 ఇన్నింగ్స్‌లలో 50 పరుగుల మార్కును అందుకోలేకపోయాడు. ఆస్ట్రేలియాపై నాల్గవ టీ20 మ్యాచ్‌లో గిల్ చేసిన బ్యాటింగ్ ప్రదర్శన, జట్టు ఓటమికి కారణమైందంటూ విమర్శలకు దారితీసింది.

నాల్గవ టీ20లో శుభ్‌మన్ గిల్ 46 పరుగులు చేసి జట్టు తరఫున టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అయితే, అతని ఇన్నింగ్స్ వేగంపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. గిల్ తన 46 పరుగులు చేయడానికి 39 బంతులు తీసుకున్నాడు. అతని స్ట్రైక్ రేట్ కేవలం 117.95 మాత్రమే. టీ20 క్రికెట్‌లో ఇది చాలా నెమ్మదైన ఇన్నింగ్స్‌గా పరిగణిస్తారు. గిల్ ఏకంగా 11 డాట్ బాల్స్ ఆడాడు. అంటే, దాదాపు రెండు ఓవర్ల పాటు అతను ఒక్క పరుగు కూడా చేయలేదు. దీని కారణంగా సహచర ఆటగాళ్లపై, జట్టు మొత్తం స్కోరుపై ఒత్తిడి పెరిగింది.శుభ్‌మన్ గిల్ నిలకడగా విఫలమవుతుండటంతో, టీ20 అంతర్జాతీయ జట్టులో అతని స్థానంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. టీమిండియా గిల్‌ను వైస్ కెప్టెన్‌గా చేసి ఓపెనింగ్ స్థానాన్ని కల్పించింది. అయితే, గతంలో అతని స్థానంలో ఆడిన సంజు సామ్సన్ అద్భుత ప్రదర్శన చేశాడు. అలాగే యంగ్ ఓపెనర్ యశస్వి జైస్వాల్ టీ20ల్లో 160కి పైగా స్ట్రైక్ రేట్‌తో మెరిసినా, ప్రస్తుతం జట్టులో స్థానం దక్కించుకోలేకపోతున్నాడు.



Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.